


# నిరీక్షణ

- సర్వజిత్

అటూ, ఇటూ ఎత్తుగా పెరిగిన చెట్లమధ్య నల్లని తారురోడ్డు మీద తెల్లటి మారుతీకారు వేగంగా దూసుకుపోతోంది.

కారునడుపుతున్న విశ్వం మనస్సుకూడా అంత కంటే వేగంగానూ పరుగెడుతోంది.

అతను చాలా ఉద్వేగంగా ఉన్నాడు.

అతని మనస్సునిండా ఆలోచనలు అస్తవ్యస్తంగా కలచివేస్తున్నాయి.

రోడ్డు దాదాపుగా నిర్మానుష్యంగా ఉండడం వల్ల అతని డ్రైవింగ్‌కి ఇబ్బంది కలగడంలేదుగానీ, అతనున్న పరిస్థితిలో అంతవేగంగా కారునడపడం నిజానికి చాలాకష్టం.

ఆరేళ్ల నిరీక్షణ తరువాత తన హిమబిందుని కలుసుకోబోతున్న ఉద్వేగం. అందుకు సంబంధించిన ఆలోచనలు అతడిని అస్థిమితంగా చేస్తున్నాయి.

ఆరేళ్ల నిరీక్షణ ఆరుయుగాలుగా గడిపాడు.

ఈ ఆరేళ్లూ ఆమెకోసం ఎంతపరితపించాడో మాటల్లో వర్ణించడం సాధ్యంకాదు.

ఆరేళ్ల క్రిందట అతను ఉద్యోగంకోసం ఆస్ట్రేలియా వెళ్లాడు.

వెళ్లిన దగ్గరనుంచి రెండునెలల పాటు రెండు రోజుల కొకసారి ఫోన్‌చేసి బిందుతో గంటల తరబడి మాట్లాడాడు.

ఆ తరువాత ఆకస్మికంగా ఆమెజాడ తెలియలేదు.

ఆమె ఇంటిఫోన్ కట్ అయ్యింది.

ఆమెకు తెలిసిన వారికి ఫోన్‌చేస్తే ఆమె కుటుంబం ఇల్లు అమ్మేసి వెళ్లిపోయారని చెప్పారు.

బంధువులు, మిత్రులు అందరికీ ఎడతెరిపి లేకుండా ఫోన్‌లు చేసినా ఆమె గురించిన ఆచూకి లభ్యం కాలేదు.

"నువ్వు హిమబిందు గురించి ఆందోళన పడి కెరీర్ పాడుచేసుకోవద్దు. నాశక్తి వంచన లేకుండా బిందు ఎక్కడుందో తెలుసుకుని నీకు చెబుతాను. నీ పెళ్లి బిందుతోనే చేస్తాను. బిందు అంటే మాకు ఎంత ఇష్టమో నీకూ తెలుసు. ఏదైనా సమస్య ఉంటే నేను తీర్చేవాడిని. నీతోనూ ఒక్కమాట చెప్పకుండా వాళ్లు ఇల్లు అమ్మేసి వెళ్లిపోవడం నాకూ ఆశ్చర్యంగా ఉంది. నువ్వు కంగారుపడకు." అంటూ విశ్వం తండ్రి చంద్రశేఖరం, తల్లి అనసూయ పదేపదే కొడుక్కి చెబుతూ అనునయించారు.

తనను ఎంతగానో ప్రేమించిన బిందు అలా అదృశ్యం కావడం అతనికి అయోమయంగా అనిపించింది.

సెలవు పెట్టుకుని, లేదా ఉద్యోగం మానేసి వచ్చేద్దామనుకున్నాడు.

కానీ, తల్లిదండ్రులు పదేపదే అనునయించడం. మిత్రులు ధైర్యం చెప్పడంతో కొంత ఓపిక పట్టాడు విశ్వం.

ఏడాది గడవంగానే సెలవు పెట్టి రావాలనుకున్న ప్రయాణం కాస్తా మరోఐదునెలలు వాయిదాపడింది.

ప్రకృతి వైపరీత్యాలు, అమెరికా-ఇరాక్ యుద్ధం వగైరా అడ్డంకులు అతని ప్రయాణానికి అడ్డం పడ్డాయి.

చివరికి సంవత్సరంన్నర తరువాత ఇండియా వచ్చాడు విశ్వం.

చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిదిగగానే టాక్సీ చూసుకుని బయలుదేరాడు.

ఫ్లైట్‌లో ఎయిర్‌హోస్టెస్ ఇచ్చిన డిన్నర్, జ్యూసూ తప్ప అతనింకేమీ తినలేదు, తినాలనిపించలేదు.

ఎప్పుడు ఇంటికి వెళదామా, అక్కడనుంచి హిమబిందు ఊరువెళదామా అన్నదే అతని ఆరాటం.

ఇన్నాళ్లూ తన బిందు కనిపించలేదంటే అతనికి నమ్మశక్యం కావడంలేదు.

ఏదో జరిగిఉంటుందని, అదితెలిస్తే ఎక్కడ తను ఉద్యోగం వదులుకుని వచ్చేస్తాడోనని, తనకి చెప్పకుండా అంతా దాస్తున్నారనీ అతను అను కుంటున్నాడు.

ఉదయం పదకొండు గంటలకు ఇల్లు చేరేసరికి అంతా బిలబిల మంటూ వచ్చారు.

పలుకరింపులు, కుశలప్రశ్నలతో దాదాపు ఒక గంట దాకా విశ్వాన్ని ఊపిరి సలుపుకోనివ్వలేదు

పలుకరింపులు అయ్యాక, ఇరుగుపొరుగు వారు వెళ్లాక చటుక్కున కుర్చీలోంచిలేచి; 'అమ్మా...నేనలా బిందూ వాళ్ల ఊరువెళ్లొస్తాను' అన్నాడు తల్లితో.

'నువ్వు వచ్చిన దగ్గర్నించీ చూస్తున్నాను. అన్యమనస్కంగా మాట్లాడుతూ ఎప్పుడెప్పుడు బిందు ఊరువెళదామా అని తొందరపడుతున్నావు....

మేం ఏమీదాచడం లేదురా, వాళ్లు ఎక్కడికి వెళ్లారో నిజంగా ఎవరికీ తెలీదురా.... విశ్వం తల్లి అనసూయ అన్నది.

'అవున్రా..... నీదగ్గర మేమేమీ దాచడంలేదు. నేను ఐదారుసార్లు వాళ్ల ఊరువెళ్లాను. తెలిసిన వారినీ, తెలియనివారినీ అందరినీ అడిగాను రాఘవరావు గారి గురించి ప్రస్తుతానికి హైదరాబాద్ మకాం మారుస్తున్నాననీ, ఆ తరువాత ఎక్కడ ఉండేది ఇంకా నిర్ణయించుకోలేదనీ-వాళ్ల వాళ్లందరికీ రాఘువరావు గారు చెప్పారట. ఇల్లు, పొలం

**సుమారు రెండున్నర దశాబ్దాలుగా ఉప సంపాదకుడుగా విశేషమైన అనుభవం ఉన్న ఈ కథా రచయిత 'సర్వజిత్' అసలు పేరు సూర్య నారాయణ.**

**అట్టడుగు వర్గాల జీవన పక్షపాతిగా సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలని తన కథావస్తువులుగా చేసుకొని 30 సంవత్సరాలలో రాసిన కథలన్నింటినీ ఈ మధ్యనే 'ఉన్నదంతే' అంటూ కథల సంపుటిని తీసుకువచ్చి, అందరి ప్రశంసలు అందుకున్నారు. 'చినుకు' కోసం ప్రత్యేకంగా అందిస్తున్న కథనం ఇది. స్నేహ స్వభావం, నిరాడంబరత్వం సర్వజిత్‌కున్న మంచి గుణాలు.**

అమ్మేశారు. ఇంతవరకూ బంధువులకు గానీ, స్నేహితులకుగానీ ఆయన గురించిన సమాచారం తెలీలేదు..." విశ్వం తండ్రి చంద్రశేఖరంగారు కొడుకుతో అన్నారు.

'మీరిద్దరూ ఎంతగా ప్రేమించుకున్నదీ నాకు తెలుసు. బిందు ఈ ఇంటి కోడలుగా వస్తుందంటే నేనెంతో సంతోషించాను... అలాంటిది అసలు ఏమయిందో తెలియకుండా ఉంది...' కళ్ల నీళ్ళు పెట్టుకున్నది తల్లి అనసూయ.

కుర్చీలో కూలబడ్డాడు విశ్వం.

తల్లిదండ్రుల మాటల్లో ధ్వనించిన బాధ, వాళ్ల ముఖాల్లో ద్యోదకమయిన భావం అర్థంచేసుకున్నాడు

అనుమానించవలసిన అవసరమూ అతనికి కనిపంచలేదు.

'ఏమయ్యింది హిమబిందు.... తన బిందుకి ఏమయి ఉంటుంది?'

అర్థం కాని పజిల్ అతని గుండెను పిండేస్తోంది.

స్నానంచేసి, తల్లి బలవంతంమీద భోజనానికి కూర్చున్నాడు.

అతనికి తినాలని అనిపించడంలేదు.

కాని అనసూయ, కొడుకు తలనిమురుతూ, అనునయిస్తూ, కొసరి కొసరి వడ్డిస్తూ బలవంతంగా తినిపించింది.

అతనికి చాలా అలసటగా ఉంది.

ఇంతలో ఎవరో వచ్చారు. మళ్లీ పలకరింపులు, వాళ్లు వెళ్లాక ఒకళ్లిద్దరు చిన్ననాటి స్నేహితులు వచ్చారు.

తను ఉద్యోగం చేస్తున్న దేశం గురించి, అక్కడి పరిస్థితుల గురించీ వాళ్లు ఉత్సాహంగా అడిగారు. అన్యమనస్కంగా విశ్వం సమాధానం చెప్పాడు.

'ఏరా బాగా టైరయిపోయావనుకుంటా. మళ్లీ వస్తాం. రెస్టుతీసుకో....' అని చెప్పివాళ్లు వెళ్లిపోయారు.

సాయంత్రం నాలుగు గంటలు కావస్తోంది.

ఇంక ఇంట్లో కుర్చోలేక పోయాడు విశ్వం. బయటకు వచ్చాడు.

ఎవరిదగ్గరికీ వెళ్లాలనిపించలేదు. బిందు వాళ్ల ఊరు బయలుదేరాడు.

అక్కడికి ఐదుకిలోమీటర్ల దూరంలో బిందు వాళ్ల ఊరు ఉంది.

ఆ ఊరుకీ, ఈ ఊరుకీ మధ్యలో హైస్కూలు, జూనియర్ కాలేజి ఉన్నాయి. ఈ మధ్యనే అక్కడ ఇంజనీరింగ్ కాలేజి కూడా పెట్టారు. ఆ ఇంజనీరింగ్ కాలేజి ఫస్ట్ బ్యాచ్‌లోనే విశ్వం చదివింది.

స్కూటర్‌మీద వెళితే ఆ ఊరు పావుగంట ప్రయాణం.

నడుచుకుంటూనో, సైకిల్‌మీదనో ఆ ఊరు బిందుతో కలిసి ఎన్నోసార్లు వెళ్లాడు విశ్వం.

ఆ హైస్కూలులో ఒకేక్లాసులో ఇద్దరూ కలిసి చదువుకున్నారు. జూనియర్ కాలేజిలోనూ గ్రూపులు వేరయినా ఇద్దరూ కలిసే చదువుకున్నారు.

ఎంసెట్‌లో ర్యాంకు తెచ్చుకుని ఆ ఇంజనీరింగ్ కాలేజిలోనే సీటు తెచ్చుకున్నాడు విశ్వం. బిందు బి.కాంలో చేరింది.

అల్లరి చిల్లరిగా హైస్కూలు జీవితం గడిచిపోయింది. ఇంటర్ మొదటి సంవత్సరమూ అంతే.

ఇంటర్ ఫైనల్‌లో, పరిపక్వత దిశగా వయసు మళ్లుతున్న సమయంలో విశ్వం-హిమబిందు మధ్య ప్రేమ బీజంపడింది.

రోజులు గడుస్తుంటే అది మొక్కయి, మొగ్గ తొడిగింది.

పచ్చటి పొలాలగట్ల మీద, మామిడి తోటల్లో, కొబ్బరి తోటల్లో, పిల్ల కాలువ గట్లమీద తుళ్లుతూ, కబుర్లు చెప్పుకుంటూ, పావురాయితో కబురు పంపుకుంటూ, ఎన్నెన్ని మధురస్మృతులో మూట గట్టుకున్నారు.

క్షణం ఎడబాటునీ తట్టుకోలేనంతగా ఇద్దరూ ఒక్కరుగా కలిసిపోయారు.

వీళ్ల వ్యవహారం ఆ ఇంటికీ, ఈ ఇంటికీ తెలిసింది. మొదట్లో చిర్రుబుర్రులు సహజంగానే ఎదురయ్యాయి.

తరువాత వాళ్ల పట్టుదలా, బింకం పెద్దవాళ్లకి మనస్తాపాన్ని కలిగించింది.

అయితే అబ్బాయిని వాళ్లూ, అమ్మాయిని వీళ్లు చూశాక, వాకబులూ, పరీక్షలు అయ్యాక, ఆ కుటుంబాన్ని ఈ కుటుంబం, ఈ కుటుంబాన్ని ఆ కుటుంబం తెలుసుకున్నాక పర్వాలేదులే అని సరిపెట్టుకున్నారు.

అలా పెద్దలు సరిపెట్టుకున్నాక విశ్వం ఇంటికి హిమబిందు రావడం, హిమబిందు ఇంటికి విశ్వం రావడం ప్రారంబమయ్యాయి. పెద్దవాళ్లూ దగ్గరయ్యారు.

కాబోయే అల్లుడుగా విశ్వం, కాబోయే కోడలుగా బిందూ ప్రచారంలోకి వచ్చేశారు. వాళ్ల ప్రేమకి అడ్డంకిలేదు.

విశ్వం ఇంజనీరింగ్ పూర్తయ్యాక పెళ్లిచేసేద్దామనుకున్నారు చంద్రశేఖరం.

**మేరీ క్యూరి**

పోలండ్ రాజధాని వార్సాలో 7-11-1867న జన్మించిన మేరీక్యూరి జూన్4, 1934న మరణించింది. భౌతికశాస్త్రంలోను, గణితశాస్త్రంలోను డిగ్రీలు పొందిన ఈమె 'పోలోనియం' ని కనిపెట్టారు. యురేనియం కంటే వందరెట్లు అధికంగా రేడియో ధార్మికత 'పోలోనియం' లో ఉండడము విశేషము. అలాగే 1898 అత్యధిక రేడియో ధార్మికత గల గనిగా 'రేడియం' ని కనిపెట్టారు. పియో, బెకెరల్ క్యూరీలకు సంయుక్తంగా 1903లో నోబుల్ బహుమతి వచ్చింది. 1911లో రసాయన శాస్త్రంలో క్యూరి నోబెల్ బహుమతి పొందిన తొలి మహిళగా రికార్డుకెక్కింది.

కానీ ఏదైనా జాబ్‌లో చేరాక పెళ్లి చేసుకుంటానని ఒక్క సంవత్సరం ఆగమని విశ్వం అన్నాడు. అందుకు బిందు కూడా సరేనంది.

చంద్రశేఖరంగారూ, రాఘవయ్యగారూ అలాగే కానిద్దాం అన్నారు.

అయితే విశ్వం తల్లి అనసూయ, బిందు తల్లి వేణమ్మ ఆ మూడుముళ్లూ వేయిస్తేనే మంచిదన్నారు.

కానీ మగవాళ్ల మాటే చెల్లుబడి అయ్యింది.

ఆ తరువాత విశ్వం అనుకున్నట్లు అన్నీ కలిసి వచ్చాయి. ఉద్యోగరీత్యా ఆస్ట్రేలియా వెళ్లడమూ జరిగింది.

మూడునెలలు బాగానే గడిచాయి. ఆ తరువాతనే హిమబిందు జాడతెలియకుండా పోయింది.

హైస్కూలు ముందూ, కాలేజిముందు కాసేపు స్కూటర్ ఆపుచేసి గతస్మృతులు నెమరు వేసుకున్నాడు విశ్వం.

బిందు ఊరువెళ్లాడు.

అక్కడ తెలిసిన వాళ్లనీ, తెలియని వాళ్లనీ అందరినీ రాఘవయ్యగారి గురించి అడిగాడు.

ఒకటే సమాధానం-తన తండ్రి తనతో చెప్పిన మాటే-వాళ్లు చెప్పారు.

దిగులుగా ఇంటి కొచ్చాడు. కొడుకు ఎక్కడికి వెళ్లివచ్చిందీ అర్థం చేసుకున్న అనసూయ అతడిని ఇంక మాట్లాడించలేదు. విశ్వం ఉన్న నెల రోజులూ బిందు కోసం చేయని ప్రయత్నమంటూ లేదు.

సెలవు అయిపో వచ్చింది. మళ్లీ తయారు ఆస్ట్రేలియా వెళ్లిపోవాలి. కానీ అతనికి వెళ్లాలని పించలేదు.

తల్లిదండ్రులు అనునయించారు. స్నేహితులు, బంధువులు అనునయించారు. అన్యమనస్కంగానే అతడు ఆస్ట్రేలియా వెళ్లాడు.

అలా ఐదేళ్లు గడిచిపోయాయి. అతడు సెలవు మీదరావడం, ఆమెకోసం గాలించడం... బరువు గుండెలో విదేశాలకు వెళ్లిపోవడం...

ఇది ఆరోసంవత్సరం.

లగేజి ఇంట్లో పారేసి, కారుతీసుకుని హడావుడిగా బయలుదేరాడు విశ్వం. ప్రశాంతమైన ఏజన్సీ వాతావరణం.

నల్లటి రోడ్డుమీద తెల్లటి మారుతీకారు వేగంగా పోతోంది.

ఎడతెరిపి లేని ఆలోచనల మధ్య, దాటుకుంటూ పోతున్న గ్రామాలనీ, గ్రామాల పేర్లనీ బోర్డులనూ పరిశీలిస్తూ వేగంగా కారు నడుపు తున్నాడు.

అలా ఏకధాటిగా ఐదుగంటలు ప్రయాణం చేసిన తరువాత కనిపించింది తనకి కావలసిన గ్రామంపేరు.

కారు వేగం తగ్గించాడు.

ఆ గ్రామం దాటి ఫర్లాంగున్నర ముందుకు వెళ్లాక 'శాంతివనం విద్యానికేతన్' అన్న బోర్డు, ఆబోర్డు మీద ఎటు వెళ్లాలో బాణంగుర్తు కనిపించింది.

క్షణంసేపు కారు ఆపాడు విశ్వం.

ఒక్కసారి అతని గుండె వేగంగా కొట్టుకుంది. ఆ బాణం గుర్తుచూపిన వైపు కారుపోనిచ్చాడు.

రెండే ఫర్లాంగులు అలా వెళ్లాక, పచ్చటి పొలాల మధ్య, చుట్టూ మామిడి, కొబ్బరి చెట్ల మధ్య రేకులు, వాటిమీద రెల్లుగడ్డి వేసిన షెడ్లు కనిపించాయి.

వాటిని చూడ గానే విశ్వం ఉద్వేగానికి లోనయ్యాడు.

గేటు దగ్గర కారు ఆపుచేసి కారు దిగి వెళ్లాడు. చటుక్కున వాచ్‌మెన్ లేచి నిల్చుని "ఎవరు కావాలి సర్?" అనడిగాడు.

"బిందు....హిమబిందు...."

## ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ

జూన్ 6, 1928న ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ మొదటి ప్రచురణ వెలువడింది. మొదటి ఎడిషన్‌ను "న్యూ ఇంగ్లీషు డిక్షనరీ ఆఫ్ హిస్టారి కల్ ప్రిన్సిపుల్స్" అనే పేరుతో ప్రచురించారు. జేమ్స్‌ముర్రే సంపాదకత్వంలో అనేక మంది భాషాశాస్త్రవేత్తలు 40 సంవత్సరాలపాటు చేసిన కృషి ఫలితంగా ఈ నిఘంటువు రూపొందింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ నిఘంటువులో సుమారు 5 లక్షల పదాలున్నాయి. 1993 లో 20 సంపుటాల ఈ నిఘంటువు సంస్కరణపూర్తయి 2013వ సంవత్సరానికి మార్కెట్ లోకి వస్తుంది.

వాచ్‌మెన్ గేటుతీసి "సర్ అక్కడ కుర్చోండి సర్, అమ్మగారు వస్తారు'' అన్నాడు. విశ్వం అక్కడికి వెళ్లికూర్చున్నాడు. ఎంతో ప్రశాంతంగా ఉంది అక్కడి వాతావరణం. చల్లటి గాలి వీస్తోంది. టీచర్లు చెబుతున్న పాఠాలు, పిల్లల గోలచిన్నగా వినివిస్తున్నాయి. కాస్సేపటికి పదేళ్ల పిల్ల ట్రేలో మంచినీళ్లు తీసుకువచ్చి ఇచ్చింది. గడగడ తాగేశాడు విశ్వం.

## కార్లపోటీలు

**నారాయణ్ కార్తికేయన్ గురించి ఇవాళ మనందరికీ తెలుసు. ఒక భారతీయుడు కార్ల పందెంలో దూసుకు వెళ్ళిపోవడం గురించి 'యువత' ఎంతో ప్రేరణ పొందుతోంది. అయితే ఈ కార్ల పోటీలు ఎప్పుడు ప్రారంభమయ్యాయో తెలుసా? జూన్ 11, 1895న ప్రపంచంలో మొదటి కార్ల పందెం పారిస్ నండి బోర్డా వరకు నిర్వహింప బడింది.**

ఓ ఐదునిమిషాలు గడిచాయి.

పెద్ద ఎర్రటి అంచు ఉన్న తెల్లచీర కట్టుకుని, భుజం నిండుగా పైటకప్పుకున్న ఒక యువతి వచ్చిందక్కడికి.

విశ్వం లేచి నిల్చున్నాడు. "బిందు....హిమ బిందు కావాలి..." అన్నాడు.

అతని ముఖంలోకి సూటిగా చూసిందామె. పేలవంగా, పెదవులు విచ్చీ విచ్చనట్లు నవ్విందామె.

"నేను హిమబిందునే విశ్వం." అన్నదామె

ఆ మాటకి ఉలిక్కిపడ్డాడు విశ్వం. ఆమె ముఖం పరిశీలనగా చూశాడు.

"బిందూ.... నువ్వు ...నువ్వు..." అతనిగొంతు పెగలల్లేదు.

"అవును నేనే..."

ఆమెలో అప్పటి ఛార్మింగ్‌లేదు. ఆ మాటకొస్తే అసలు ఛార్మింగేలేదు. మనిషి బాగా సన్నబడి పోయింది. దెబ్బయ్యేళ్లు ఒక్కసారిగా మీద పడినట్లు ముసలితనం వచ్చినదానిలా అయిపోయింది. "బిందూ ఏమిటిలా అయిపోయావ్?" ఎలాగో గొంతు పెగల్చుకుని అడిగాడు. అతనికంతా అయోమయంగా ఉంది. కుర్చీలో కూలబడి పోయాడు.

ఆమె కాస్సేపు మాట్లాడలేదు. కుర్చీ లాక్కుని అతనికి కొంచెం దూరంగా కూర్చున్నది. అప్పుడు మళ్లీ ఆమెను పరిశీలనగా చూశాడు.

ఆమె మెడలో సన్నటి గొలుసు, ఒకచేతికి ఒక బంగారుగాజు, మరో చేతికి వాచి ఉన్నాయి. జుట్టు వలుచబడినట్టుంది. అక్కడక్కడ నెరసినట్లు ఉంది.

ఒక్కసారిగా అతనికి ఉద్వేగం తన్ను కొచ్చింది. కళ్లు అశ్రు పూరితాలయ్యాయి.

"బిందూ ఏమిటిన్నాళ్లూ ఎవరికీ కనిపించ కుండా..." అసలు ఏమిటిలా అయిపోయావ్? అనడిగాడు.

విశ్వం ఎంత ఉద్వేగంలో ఉన్నాడో ఆమెకు అర్థమయింది.

"అందరికీ దూరంగా వెళ్లాలనుకున్నాను విశ్వం" నెమ్మదిగా అన్నదామె.

చురుక్కున ఆమె ముఖంలోకి చూశాడు. "ఏం? ఎందుకు?" అడిగాడు.

ఆమె కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి. అతనికి కనిపించకుండా తలవంచుకుంది.

"ఏదో ఒకరోజు నువ్విలా వస్తావని నాకు తెలుసు విశ్వం... చాలా మంది జీవితాల్లో అనుకున్నది అనుకున్నట్లు జరగదు. బహుశా నేను ఆకోవకి చెందినదాన్ని... ఇప్పుడు నేను రోగిష్టిదాన్ని విశ్వం...."

"బిందూ......"

"ఉండు... నన్ను పూర్తిగామాట్లాడనీ... నాకు కేన్సర్ లాంటి రోగం వచ్చినా బ్రతికినన్నాళ్లూ నీ భార్యగా, నీ గుండెల్లో ఒదిగి ఉండాలనుకునే దాన్ని.... కానీ నాకు వచ్చినరోగం ఎయిడ్స్..."

"బిందూ....."

"అవును విశ్వం... నువ్వు ఫారెన్ వెళ్లాకే అది బయటపడింది. అది నాకు ఎలా ఎటాక్ అయ్యిందో ఊహించలేను.... నాదురదృష్టం... మా తాతగారి ఊరువెళ్లినప్పుడు జ్వరం పడ్డాను.. అక్కడ డాక్టర్

ఇంజెక్షన్లుచేశారు. పల్లెటూరు... వాడిన సూదులు మళ్లీ మళ్లీ వాడడం వల్ల ఇలాంటి పరిణామాలు సంభవిస్తాయి.... చెప్పానుగా నేను దురదృష్ట వంతురాల్ని, నయం చేసుకోలేని రోగానికి గురయిపోయాను......"

అతను అచేతనంగా వింటున్నాడు. "నేనేం చేయాలి. ఈ విషయం చెప్పి నీగుండె గాయ పర్చాలా? అది నాకిష్టం లేదు. అమ్మ, నాన్న, అన్నయ్యని ఒప్పించాను. మిగిలిన బంధువులకి, స్నేహితులకి ఎవరికీ చెప్పకుండా, ఎవరికీ తెలియకుండా నేను ఈ ఏకాంత, ప్రశాంత ప్రదేశంలో ఈ ఏజన్సీ పిల్లల కోసం ఒక స్కూలు పెట్టి ఇక్కడ గడపాలనుకున్నాను. అమ్మ, నాన్నలని, స్టేట్స్‌లో అన్నయ్య దగ్గరకి బలవంతంగా పంపించాను...."

కొద్దిసేపు చెప్పడం ఆపిందామె. కళ్లజోడుతీసి కళ్లు తుడుచుకుంది.

"కొన్నాళ్లు నీకు దూరంగా ఉంటే నాకు నువ్వు దూరం అవుతావనుకున్నాను... కానీ అది నా భ్రమ అనినాకు తెలుసు.... చెప్పానుగా ఏదో ఒకరోజు నువ్వు వస్తావని అనుకుంటున్నానని....."

"ఇలా ఎందుకు జరిగింది బిందూ?" బేలగా అడిగాడు విశ్వం.

"జరిగింది.... మందు లేని ఈ రోగంతో రోజు రోజుకీ చావుకు దగ్గరవు తున్ననేను కుమిలిపోతూ బ్రతకడం కన్న బ్రతికి నన్నాళ్లూ ఏదేనా ఒక మంచిపని చెయ్యలను కున్నాను. ఏ సౌకర్యాలు లేని ఈ ఏజన్సీ ప్రాంత ప్రజల పిల్లలకి విద్యాగంధం పూయాల నుకున్నాను. నా ఆలోచనకి అన్నయ్య 'సరే' అన్నాడు. అసలు అన్నయ్య నన్ను స్టేట్స్ వచ్చేయమన్నాడు. కానీ నా నిర్ణయం చెప్పాక, నాన్నగారితో మాట్లాడి పొలం అమ్మించి ఇక్కడ ఇవన్నీ ఏర్పాటు చేయించాడు."

విశ్వం బ్రు(మ)పేలిపోవడానికి సిద్ధంగా ఉందీ అన్నట్లుంది. కుర్చీలో వెనక్కివాలి, రెండు చేతులతో తలని గట్టిగా రుద్దుకున్నాడు.

"నువ్వు ఎగ్జైట్ కావద్దు విస్సూ.... నువ్వు ఎగ్జైట్ అయితే నేను తట్టుకోలేను... ప్రాక్టికల్‌గా ఆలోచించు... ఏదో శక్తి మనల్ని వేరుచేస్తోంది. దానికి విధి అని పేరు పెట్టుకుందాం."

ఆ పరిస్థితుల్లోనూ ఆమె పేలవంగా నవ్వింది.

ఏం మాట్లాడాలో చప్పున స్ఫురించలేదతనికి.

"నామీద నీకు అపారమైన ప్రేమ ఉంది. నాకు తెలియంది కాదు. ఈ బిందు మీద నీకున్న ఆ ప్రేమని అభిమానంగా మార్చుకో. నాయీ ప్రయత్నానికి సహాయం అందించు, నన్నొక మంచి స్నేహితురాలిగా మార్చుకో..." ఈ మాట అంటున్నప్పుడు ఆమె కంఠం గద్గదమయ్యింది.

విశ్వం దెబ్బతిన్నట్లు చూశాడు.

"నువ్వలా చూడకు విశ్వం... ప్లీజ్.... త్యాగం లాంటి పనికి రాని పెద్దమాటలు నేను మాట్లాడడం లేదు...."

అతను జేబురుమాలతో ముఖం తుడుచు కుంటూ వలవలా ఏడ్చేశాడు. క్షణం పోయాక బిందు నెమ్మదిగా లేచి బయటికి వెళ్లింది. కాస్సేపటికి ఇందాకటి అమ్మాయి ట్రేలో రెండు గ్లాసులతో మంచినీళ్లు, కాఫీ తీసుకు వచ్చింది. మంచి నీళ్లు తాగి, ఆ చల్లటినీళ్లతో ముఖం కడుక్కుని, తల తడుపుకుని, కాఫీతాగాడు. మరికాస్సేపటికి బిందు వచ్చింది. ఇద్దరి మధ్యా చాలాసేపు నిశ్శబ్దంగా గడిచింది. "ప్లీజ్ ప్రాక్టికల్‌గా ఆలోచించు విస్సూ.... ఆసుపత్రులు, టెస్టులులాంటి ప్రయోజనం లేని వాటితో ఇబ్బంది

## అస్పృశ్యత నేరమే!

గాంధి సిద్ధాంతాలలో ప్రధాన మైనటు వంటి 'అస్పృశ్యతా నివారణ' గాంధీ మరణానంతరం, అనేక మంది నాయకులు నడిపిన ఉద్యమాల ప్రభావం వలన, ప్రజాందోళనల వలన జూన్ 1, 1955 న అస్పృశ్యతను నేరంగా పరిగణించే చట్టం అమలు లోకి వచ్చింది.

పెట్టకు. ఇలా సమాజ సేవచేస్తూ ఈ ప్రశాంతమైన వాతావరణంలో ప్రశాంతంగా గడుపుతూ మరణిద్దామనుకుంటున్నాను....” నెమ్మదిగా చెప్పిందామె.

బిందు ఒక నిర్ణయం అంటూ తీసుకుంటే ఎంతగా కట్టుబడి ఉంటుందో అతనికి తెలియంది కాదు. అయినా ఆ పరిస్థితుల్లో ఆమెను బాధపెట్టా లని అనిపించలేదతనికి.

ఒక భయంకరమైన వ్యాధికిగురై కృంగిపోకుండా, ఆ బాధని గుండెల్లోనే దాచుకుని సమాజ సేవ చేస్తున్న బిందు ఆలోచన ముందు తన ప్రేమ అల్పంగా తోచిందతనికి.

మౌనంగా జేబులోంచి చెక్‌బుక్ తీసి సంతకం చేసి చెక్ ఆమెకు అందించాడు.

“నా ప్రయత్నానికి నీ చేయూతా?” అంటూ చెక్ అందుకుంది.

“బ్లాంక్‌చెక్!..... ఎంతో నువ్వేరాయి.” చెక్ తిరిగి ఇచ్చింది.

అంకె వేసి ఇచ్చాడు.

“విశిష్ట దాతవన్నమాట........”

“విశిష్ట వ్యక్తి, విశిష్ట కృషికి నాచిరుకానుక...” అంటూ బయటికినడిచాడు విశ్వం.

ఆమె సజల నయనాలతో చూస్తుండిపోయింది.

★


పదిలైన్లకు మించని అణువుల్లాంటి మినీ కవితలకు స్వాగతం.



## చినుకు సాహిత్య మాసపత్రిక

27, 28. మూడవ అంతస్తు, దత్తా నయా బజార్,
రాజ్ యువరాజ్ థియేటర్ ఎదురుగా, గాంధీనగర్,
విజయవాడ - 520 003. సెల్ : 9848132208

### వ్యాపార ప్రకటనలు

### లోపలి పేజీలలో :

| | | |
|---|---|---|
| క్లాసిఫైడ్స్ (4 లైన్లు) | - | రూ. 150/- |
| 1/4 పేజీ (బ్లాక్ & వైట్) | - | రూ. 350/- |
| 1/2 పేజీ (బ్లాక్ & వైట్) | - | రూ. 700/- |
| ఫుల్ పేజీ (బ్లాక్ & వైట్) | - | రూ. 1,500/- |

### మల్టీకలర్ లో :

| | | |
|---|---|---|
| కవర్ పేజీ లోపల | - | రూ. 3,000/- |
| కవర్ పేజీ వెనుక | - | రూ. 4,500/- |

ఎడిటర్